


శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024




# కోట్లాది మంది మనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా నెరవేరుద్దాం





*** కూటమి ఘన విజయంలో జనసేన గెలుపే వెన్నెముక**

*** వైసీపీ నాయకుల్ని రాజకీయ ప్రత్యర్థులుగానే చూద్దాం**

*** ప్రతీ ఒక్క నాయకుడు విషయ పరిజ్ఞానం పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి**

*** గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనం విచ్చలవిడిగా ఖర్చు జరిగింది**

*** జనసేన పార్టీ పటిష్టానికి ప్రతి ఒక్కరు కష్టపడాలి**

*** ప్రజలిచ్చిన గొప్ప విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు**

*** అధికారిక కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను, వారసులను దూరంగా ఉంచండి**

*** అతిగా ఊహించుకుని ఇష్టానుసారం ప్రవర్తించేవారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవు**

*** వారంలో ఒక రోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించాలి**

*** జనసేన పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సత్కారంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: 'భారతదేశ రాజకీయ చరిత్రలో జనసేన సాధించిన విజయం రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయ్యింది. జాతీయ స్థాయిలో నేను ఎక్కడికి వెళ్లినా నన్ను అమితంగా గౌరవించడానికి జనసేన విజయం ఎంతో దోహదపడుతుంది. ఇటీవల శ్రీ ముకేష్ అంబానీ గారి కుమారుడి వివాహానికి వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిధులు జనసేన 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయాన్ని ప్రస్తావిస్తూ ఇది ఎలా సాధ్యమని అడగడం గొప్పగా అనిపించింది. ఇది ఐదు కోట్ల ఆంధ్రులు మన మీద పెట్టుకున్న నమ్మకం అని మనం గుర్తించాలి. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ఓ గురుతర బాధ్యత అని మరువద్దు. ఆ నమ్మకాన్ని నెరవేర్చాలి' అని ఉపముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఐదేళ్ల కిందట పరాజయం తర్వాత ఎన్నో దెబ్బలు తట్టుకుని ఇంతదూరం ప్రయాణించడం సాధారణ విషయం కాదనీ, మరొకరైతే పార్టీని అప్పుడే వదిలేసేవారన్నారు. గత పాలక పక్షానికి ఇప్పుడు 11 సీట్లు రాగానే అసెంబ్లీకే రాకుండా ఉండిపోయారు... అంటే ఓటమిని తట్టుకోవడం అంత సులభం కాదు అని చెప్పారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకం జనసేన పార్టీ సాగించిన పోరాట ప్రయాణం ఇంత దూరం నడిపించిందన్నారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ తరపున ఎన్నికయిన లోక్ సభ సభ్యులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జనసేన పార్టీ సీట్లను పరిమితం చేసుకుని ఎన్నికల బరిలో దిగినప్పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. మనం తీసుకున్న 21 సీట్లు 175లో తక్కువే కావచ్చు. కానీ కూటమి 164 చోట్ల విజయ దుంధుబి మోగించడంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయి. క్షేత్ర స్థాయిలో ప్రజలు జనసేన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఎక్కడా ఓట్లు చీలకుండా కూటమికి ప్రజలంతా అండగా నిలబడిన తీరు జనసేన పార్టీ పోటీ చేసిన ప్రతిచోటా గెలిచిన తీరు రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చగలిగింది. ఓ రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు ఎంతో నిశ్శబ్దంగా, క్రమశిక్షణగా చేసిన ఓటు పోరాటం గొప్పది. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో డబ్బు వెచ్చించి మరీ వచ్చి ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ఆ ప్రజాస్వామ్య విలువలను మనం పూర్తిగా గౌరవించాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని మనమంతా సమష్టిగా పని చేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

*** అరాచక పాలనపై ప్రజలు తిరగబడ్డారు**

గత వైసీపీ పాలనలో ప్రజలంతా భయం గుప్పెట్లో బతికారు. కోట్లాది మంది ప్రజలు మార్పు కోసం ఆశగా ఎదురుచూశారు. రోడ్డు మీదకు రావాలంటే భయం. అభిప్రాయం తెలియచేయాలంటే భయం. కనీసం సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక పోస్టు పెట్టాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. బూతులు, బెదిరింపులు, కేసులు, వ్యక్తిగత దూషణలు గత ప్రభుత్వంలో నిత్యకృత్యం అయిపోయాయి. సాక్షాతూ ప్రజల చేత ఎన్నికయిన ఎంపీని బంధించి భౌతికంగా హింసించిన తీరు అందరికీ తెలిసిందే. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని 54 రోజుల పాటు జైల్లో పెట్టించిన తీరు కూడా అవగతమే. గత ప్రభుత్వ దాష్టికాలను బలంగా ఎదురొడ్డి నిలిచింది ఒక్క జనసేన పార్టీ మాత్రమే. జనసైనికులు, వీర మహిళలు తప్పు జరిగిన ప్రతి చోటా రోడ్ల మీదకు వచ్చి పోరాడిన తీరు ఐదు కోట్ల మంది ప్రజలకు బలం అయ్యింది. అదే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచింది. ఎన్నో పోరాటాలు, ఎంతో కష్టం, శ్రమ పడిన జనసైనికులకు, నాయకులకు ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా నమస్కారాలు. జనసేన పోటీ చేయని చోట కూడా బలంగా నిలబడి కూటమి ప్రభుత్వం రావడానికి అన్ని విధాలా సహకరించిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు.

*** మన బలం 20 శాతానికి పెరిగింది**

శ్రీ పొట్టి శ్రీరాములు, శ్రీమతి డొక్కా సీతమ్మ గారి వంటి మహనీయుల సేవలు మనం మర్చిపోతే కృతఘ్నులుగా మిగిలిపోతాం. అలాంటి మహనీయుల ప్రేరణతోనే ఏ పదవీ ఆశించకుండానే రాజకీయ ప్రయాణం మొదలుపెట్టాను. పదవి ఉన్నా లేకున్నా కడవరకు ప్రజల కోసం పని చేయాలన్న తపనతోనే రాజకీయాలు మొదలు పెట్టాను. ఈ ప్రయాణంలో ఇప్పటి వరకు అధికారం చూడలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కీలకమైన శాఖలను తీసుకున్నాం. ఈ శాఖల్లో తగిన విధివిధానాలు నిర్ణయించి శాఖలను పటిష్టంగా తీర్చిదిద్దిన తర్వాత ఈ బాధ్యతలు కూడా తగిన విధంగా అప్పగిస్తాను. ప్రధాన మంత్రి శ్రీ మోదీ గారితో ఏం మాట్లాడాలని ఇటీవల పార్టీ ఎంపీలు అడిగారు. 140 కోట్ల మంది భారతీయుల బరువు మోసే ఆయనకు మన తరపున బరువు దించే అంశాలే మాట్లాడిరావాలని సూచించాను. ప్రధాని శ్రీ మోదీ గారితో అవసరం అయిన సందర్భంలో ఖచ్చింతగా 5 కోట్ల ఆంధ్రుల కోసం మాట్లాడుతాము. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకుండా చూసే అంశం గురించి, రైల్వే జోన్ విషయం గురించి రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెంపు గురించి మాట్లాడుతాను. ప్రజలకు అవసరం అయిన విషయాల గురించి మాత్రమే చర్చిస్తాను. మనం రాష్ట్రం కోసం బలంగా నిలబడ్డాం అని ప్రజలు నమ్మారు. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే జనసేన బలం 7 శాతం నుంచి 20 శాతంకు పెరిగినట్టు సర్వేలు చెబుతున్నాయి. గెలిచిన వారికి కూడా ఊహించని మెజారిటీలు వచ్చాయి. జనసేన ఓటు బలంగా కూటమి వైపు టర్న్ కావడం శుభసూచకం. అధికారంలోకి వచ్చామని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు మళ్లీ మనం చేయకూడదు. వైసీపీ నాయకులు మనకి శత్రువులు కాదు. కేవలం రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే. వారి విధానాల మీదనే మన పోరాటం ఉండాలి. వ్యక్తిగతంగా కాదు. ఈ సందేశాన్ని ప్రతి ఒక్కరు లోతుగా అర్థం చేసుకోవాలి. కక్ష సాధింపులు, వ్యక్తిగత వేధింపులు, దూషణలకు దూరంగా ఉండాలి. ఏదైనా అంశం మీద చర్చ జరిగినప్పుడు భావంలోని తీవ్రతను భాషలో చూపించాల్సిన అవసరం లేదు. సబ్జెక్ట్ మీద పూర్తి అవగాహన ఉంటే పరుషపదజాలం లేకుండానే చెప్పవచ్చు. దీనిని ప్రతి ఒక్కరు పాటించాలి. ముఖ్యంగా రౌడీయిజం, గూండాయిజం నమ్ముకోవడం పూర్తిగా పక్కన పెట్టి ప్రజల్లో పార్టీ పట్ల పూర్తి విశ్వాసం నింపేలా పని చేయాల్సిన అవసరం ఉంది.





**కొనసాగింపు 2వ పేజీలో...**

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 16 జూలై 2024









*** శాఖల్లో లెక్కలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది**

గత ప్రభుత్వ హయాంలో పెట్టిన అడ్డగోలు ఖర్చులు, నిధులు వినియోగం చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. కనీసం కార్యాలయంలో ఫర్నిచర్ కూడా కొనుగోలు చేయవద్దని సొంత ఫర్నిచర్ నే కార్యాలయంలో వాడుతున్నాను. ప్రజాధనాన్ని రూపాయి కూడా అనవసరంగా వృధా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. రూ. 200 కోట్లు ఖర్చు పెడితే ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చే ఎన్నో పథకాలను పాలకులు వదిలేశారు. రూ. 600 కోట్లు ఖర్చు చేసి రుషి కొండ ప్యాలెస్ ను ఏ కారణం చేత కట్టారో కూడా తెలియదు. ప్రజాధనం వినియోగంలో జాగ్రత్త వహించాలి. వీధి పోరాటాలు, రాష్ట్రం కోసం ప్రజా పోరాటాలు చేసి ఈ స్థితికి వచ్చాం. చిన్నపాటి కుర్చీ ఉంటే దానిలో కూర్చునే పాలన సాగిద్దాం. పౌర సరఫరాల శాఖ మంత్రిగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తనిఖీలు చేస్తుంటే పేదలకు వెళ్ళే బియ్యాన్ని ఎలా తరలించేస్తున్నారో, అదెంత మాఫియానో ప్రజలకు తేటతెల్లం అయింది.

*** జనం కోసం సొంత కుటుంబాన్నే పక్కన పెడతాను**

పార్టీని పటిష్టం చేయడానికి ఎవరి స్థాయిలో వారు బలంగా పని చేయాలి. నియోజకవర్గ స్థాయి నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల్లో జనవాణి నిర్వహించాలి. ప్రజల నుంచి వచ్చే వినతులు స్వీకరించి వారి సమస్యలు తీర్చడానికి ప్రాధాన్యత ఇవ్వండి. ప్రజల కష్టాలు తెలుస్తాయి. వాటిని తీర్చేందుకు ఏం చేయాలో తెలుస్తుంది. జనసేన పార్టీ నుంచి ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తే సహించను. అధికారులతో కూడా చాలా హుందాగా మాట్లాడాలి. ఇంట్లో కుటుంబ సభ్యులను అధికారిక కార్యక్రమాల్లో జోక్యం చేయనీయొద్దు. వారసత్వ రాజకీయాలకు జనసేన పార్టీ వ్యతిరేకం కాదు గాని, నాయకుల కుటుంబ సభ్యులను సహజ ధోరణిలో రాజకీయాల్లోకి తీసుకురావాలి తప్పితే జనం మీద రుద్ది వారిని ప్రమోట్ చేయాలనుకుంటే మాత్రం నేను సహించను. మన నాయకుల్ని మనమే ఇష్టానుసారం సోషల్ మీడియాలో తిడితే వారు నాకు విధేయులైనా, అమితంగా ఇష్టపడే వారైనా వారిని వదులుకోవడానికి సిద్ధం. ముఖ్యంగా మహిళా నేతలను ఎవరైనా కించపర్చినట్టు మాట్లాడితే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయి. రాజకీయాలను సంస్కరించాలి అని వచ్చిన మనమే సంస్కార హీనులుగా మారకూడదు. దీనిపై పార్టీ క్రమశిక్షణ కమిటీకి పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నాను. ప్రజలు మనల్ని ఎంతో నమ్మి ఇచ్చిన విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు. నేను లేకపోతే పార్టీ లేదు అనుకునే తత్వం వీడాలి. ఎవరు లేకపోయినా జనసేన పార్టీ ప్రయాణం ఆగిపోదు. కాలం చాలా గొప్పది. మాకంటే గొప్పవారు ఎవరూ లేరు అనుకున్న వారినే 11 సీట్లకు పరిమితం చేసింది. అదే తీరులో మనం ఆలోచిస్తే మన పరిస్థితి ఏంటి అన్నది ఆలోచించండి. నా వెనుక నిస్వార్ధంతో పని చేసే జనసైనికులు, వీర మహిళలు ఉన్నారు. క్రమశిక్షణారాహిత్యంతో నాకు లేనిపోని తలనొప్పులు తీసుకురావొద్దు. జనం కోసం పని చేసే వాడిని. ప్రజల కోసం కుటుంబాన్ని కూడా పక్కన పెట్టేస్తా. నా సొంత బిడ్డలైనా ప్రజల తర్వాతే. దాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోండి. వైసీపీ లాంటి రౌడీ పార్టీతోనే పోరాడి ఈ స్థాయికి వచ్చిన వాడిని నాకు ఎలాంటి భయాలు ఉండవని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోండి.

*** అడగండి.. నన్ను అర్థం చేసుకోండి..**

కూటమి ప్రభుత్వం అంటే కేవలం ఒక పార్టీ ప్రభుత్వం కాదు. ఎన్నికల్లో ఉమ్మడి విజయం. టీడీపీ, బీజేపీ నాయకులను ఏ మాత్రం తగ్గించి మాట్లాడవద్దు. అందరం కలిసి ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే వరకు కలిసి ప్రయాణించాలి. వ్యక్తిగతంగా ఎవర్నీ కించపర్చవద్దు. పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యం ఇస్తాం. ప్రభుత్వంలో ఉన్న నామినేటెడ్ పదవులకు అనుగుణంగా కూటమి పార్టీల మధ్య పంపకాలు ఉంటుంది కాబట్టి దానికి అనుగుణంగా నాయకులకు పదవులు కట్టబెడతాం. అవసరం అయితే కొందరికి ప్రభుత్వ పదవులు, మరికొందరికి పార్టీలో ఉన్నతస్థాయి పదవులు అందచేస్తాం. ఏ పదవి ఇచ్చినా నా గుండెల్లో మీ స్థానం పదిలంగా ఉంటుందని అర్థం చేసుకోండి. ప్రతి ఒక్కరు పెద్ద పెద్ద పదవులు కోరుతున్నారు. ఉన్న అవకాశాలను బట్టి పదవులు దక్కుతాయని అర్థం చేసుకోండి. మీకు న్యాయబద్ధంగా ఏ పదవులు కావాలో అడగండి. ఆ పదవుల గురించి, చేయాల్సిన పనుల గురించి అవగాహన పెంచుకోండి. దానిని నెరవేర్చేందుకు సాధ్యమైనంత ప్రయత్నిస్తాను. శాంతిభద్రతల విషయంలో పార్టీ నుంచి ఎన్నికయిన ప్రతినిధులు అధిక ప్రాధాన్యత ఇవ్వండి. శాంతిభద్రతలకు ఏ మాత్రం విఘాతం కలగకుండా చూసుకోండి. ఆడబిడ్డల మీద అఘాయిత్యాల విషయంలో అప్పటికప్పుడు ఆవేశాలకు లోనై సమస్యను తాత్కాలికంగా పరిష్కరించేకంటే దీనిపై శాశ్వత పరిష్కారం ఏంటి అనేది ఖచ్చితంగా ఆలోచించాలి. భీమవరానికి చెందిన యువతిని 9 రోజుల్లోగా నా ఆదేశాల మేరకు పోలీసులు పట్టుకున్నారు. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యం అయ్యారంటే అప్పటి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. ఆడబిడ్డలపై అఘాయిత్యాల నిరోధానికి ఓ శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రసార మాధ్యమాల్లో కూడా దీనిపై లోతైన చర్చ జరగాలి. ఓ పరిష్కారం సమాజం నుంచే రావాలి. పార్టీ నుంచి ఎన్నికయిన ఎమ్మెల్యేలు వారానికి ఒక్కరు చొప్పున పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాలి. ప్రజలు అందించే వినతులను స్వీకరించి వారితో ప్రత్యేకంగా మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంలో కల్తీ చేసే వారిని, అక్రమ ఎగుమతులు చేసే వారిని బలంగా ఎదుర్కొంటాం. కూటమి ప్రభుత్వంలో సుస్థిరత, ప్రజల సంపన్నత, బలమైన భవిష్యత్తు ఇచ్చేలా పని చేస్తాం.

* రెండు అనాధ శరణాలయాలకు కూరగాయలు, రూ. లక్ష చొప్పున విరాళం

ఆత్మీయ సత్కారంలో ప్రజా ప్రతినిధులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కూరగాయలతో చేసిన గుచ్చాలను అందచేశారు. అలాగే పార్టీ తరఫున ఎన్నికయిన ప్రజా ప్రతినిధులంతా కలసి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఉమ్మడిగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అందచేసిన కూరగాయల గుచ్చాలను రెండు అనాథ శరణాలయాలకు విరాళంగా అందించారు. ఈ కూరగాయల గుచ్చాల వల్ల బిడ్డలకు కడుపు నిండుతుందని, తనను ఎవరు కలవడానికి వచ్చినా ఇలాంటి పనికి వచ్చే బహుమతులే తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కూరగాయల గుచ్చాలను ఇచ్చి మిమ్మల్ని పంపలేనని అనాథ శరణాలయాల నిర్వాహకులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున విరాళం అందచేశారు. మంగళగిరి ప్రాంతానికి చెందిన ఎస్.కె.సి.బి. ఆర్ఫనేజ్ హోమ్, షైన్ ఆర్ఫనేజ్ హోమ్ లకు ఈ విరాళాలు అందించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్, పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ కందుల దుర్గేష్, ఎంపీలు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శ్రీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు శ్రీ నిమ్మక జయకృష్ణ, శ్రీమతి లోకం నాగమాధవి, శ్రీ కొణతాల రామకృష్ణ, శ్రీ పంచకర్ల రమేశ్ బాబు, శ్రీ సుందరపు విజయ్ కుమార్, శ్రీ వంశీకృష్ణ యాదవ్, శ్రీ పంతం నానాజీ, శ్రీ బత్తుల బలరామకృష్ణ, శ్రీ దేవ వరప్రసాద్, శ్రీ గిడ్డి సత్యనారాయణ, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ పులపర్తి రామాంజనేయులు, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ పత్సమట్ల ధర్మరాజు, శ్రీ చిర్రి బాలరాజు, శ్రీ మండలి బుద్ధప్రసాద్, శ్రీ ఆరణి శ్రీనివాసులు, శ్రీ ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీ శ్రీ పిడుగు హరిప్రసాద్ లు సత్కారం అందుకున్నారు.





## గంటి పెదపూడి గ్రామంలో ఘనంగా శ్రీ వారాహి అమ్మవారి పూజలు

శతఘ్ని న్యూస్: పి.గన్నవరం నియోజకవర్గం, గంటి పెదపూడి గ్రామంలో సోమవారం గంటి పెదపూడి గ్రామ ప్రజలు శ్రీ వారాహి అమ్మ వారి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళా నాయకురాలు మరియు రాజోలు ఎంపీటీసీ దార్ల కుమారి లక్ష్మి, ఏసమ్మ, గాయత్రి, జనసేన నాయకులు సాధనాల వీర వెంకట సత్యనారాయణ కొమ్మల శ్రీనివాస్, ఇందుకూరు వీరభద్రరాజు, బొరుసు సుబ్బరాజు, యర్రంశెట్టి సాయిబాబా, అడ్డగళ్ళ సురేష్, మద్దాల నాయుడు, ఆలయ అర్చకులు పూజ్యం సాయి తేజ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వారాహి అమ్మవారి పూజలు నిర్వహించారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 16 జూలై 2024




# స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో జనసేన పోరాటం సాగింది




*** పోరాటం ద్వారా సిద్ధించిన అధికారం ప్రజలకే ఉపయోగపడాలి**
*** ప్రజా ప్రతినిధులం నిత్యం ప్రజలతో మమేకం కావాలి, అన్ని శాఖలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి**
*** ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పని చేయాలి**
*** జనసేన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: 'దశాబ్ద కాలంగా జనసేన పార్టీ సాగించిన ప్రయాణం స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో సాగింది. కేసులకు వెరవకుండా అన్యాయం జరిగితే జనసైనికులు, వీర మహిళలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. పోరాటం ద్వారా సాధించిన అధికారం ప్రజలకే ఉపయోగపడాలి. జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం మరింత కష్టపడి మనమంతా పని చేయాల్సిన అవసరం ఉంద'ని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ తరఫున ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న ఈ ఆత్మీయ సత్కారం ఒక బాధ్యతను గుర్తు చేయడంగా భావించాలి. ప్రజలు ఎన్నో ఆశలతో జనసేన పార్టీకి అండగా నిలబడ్డారు. 100 శాతం స్ట్రయిక్ రేటు విజయం అందించి మన పార్టీపై వారికున్న విశ్వాసాన్ని ఓటు రూపంలో చూపారు. దాన్ని మనం నిలబెట్టుకోవాలి. ప్రజలు మనల్ని ఎంతో నమ్మారు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఇక్కడ మనం పార్టీ అధ్యక్షుల వారి సమక్షంలో ఆత్మీయ సత్కారం పొందుతున్నామంటే దాని వెనుక ఎందరో చేసిన శ్రమ, కృషి దాగున్నాయి. పార్టీ పటిష్టానికి మరింత గట్టిగా పని చేయాల్సిన అవసరం ఉంది. అన్ని విభాగాల్లోనూ పార్టీని పూర్తిగా బలోపేతం చేయడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి.

* ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేతపత్రాలపై అవగాహన పెంచుకోండి

పార్టీ తరఫున ఎన్నికయిన ఎమ్మెల్యేలంతా విషయ పరిజ్ఞానాన్ని అన్ని అంశాలపై పెంచుకోవాలి. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి స్థాయిలో ప్రజల సమస్యల మీద మాట్లాడాలి. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం మీద వివిధ రకాలుగా దుష్ప్రచారం మొదలవుతుంది. దానిని తిప్పికొట్టేలా, ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పేలా పూర్తి స్థాయి విషయ పరిజ్ఞానంతో ప్రతి ఎమ్మెల్యే నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఎప్పటికప్పుడు సమకాలీన అంశాల మీద, ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద, పాలసీల మీద పూర్తి స్థాయిలో సిద్ధం కండి. ప్రభుత్వం ప్రతివారం గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై వారానికి రెండు శ్వేత పత్రాలు విడుదల చేస్తుంది. ఈ వివరాలు కూడా పూర్తి స్థాయిలో తెలుసుకోండి. అన్ని విషయాల్లో అవగాహనతో చర్చకు వెళ్తే సంపూర్ణ ఫలితాలు వస్తాయి.

* నిశ్శబ్ద విప్లవంతో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు

జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వంలో ఉన్నాం అన్న విషయాన్ని గుర్తుంచుకుని మాట్లాడాలి. జనసేన ప్రయాణం ఎన్నో కష్టాలకోర్చిన ప్రయాణం. ఇసుక పోరాటం దగ్గర నుంచి కౌలు రైతులకు ఆపన్న హస్తం అందించడం, రోడ్ల సమస్య మీద సామాజిక మాధ్యమాల వేదికగా పోరాటం చేయడం వంటివి ఎన్నో చేశాం. వచ్చే వారంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాబోతుంది. దీనిలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాలు పంచుకోవాలి. భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని గొప్ప ఆలోచన క్రియాశీలక సభ్యత్వ బీమా. మనతోపాటు పార్టీ కోసం పని చేసిన వారికి ఆపత్కాలంలో అండగా నిలబడే గొప్ప ఆశయం కలిగిన పథకం ఇది. ఇప్పటి వరకు 344 కుటుంబాలకు సుమారు రూ. 18 కోట్ల బీమా సొమ్మును రూ. 5 లక్షల చొప్పున అందించగలిగాం. ఇలాంటి గొప్ప కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాముల్ని చేయాలి. పార్టీకి మరింత దగ్గర చేయాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బతికించడానికి ప్రజలు నిశ్శబ్ద విప్లవంతో పెను మార్పు తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బతికించారు. ప్రజలు మన దగ్గర నుంచి చాలా కోరుకుంటున్నారు. వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరింత బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

* సంయమనం పాటించండి

చిన్న చిన్న సమస్యలు ప్రతి చోటా ఉంటాయి. జనసేన పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన పార్టీ. ప్రతి ఒక్కరు ఈ కీలక సమయంలో సంయమనం పాటించాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను అర్థం చేసుకోవడానికి ప్రజలకు కాస్త సమయం పట్టింది. ఆయన ఆశయాలు ఎప్పుడూ ప్రజల కోసమే ఉంటాయి. నిజాయతీతో పోరాటం, ప్రశ్నించే తత్వం అందరిలో పెంపొందించారు. జనసైనికులు, వీర మహిళలు కీలక సమయంలో చేసిన పోరాటం చాలా గొప్పది. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులుపడ్డారు. సాక్షాత్తు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విశాఖలో జనవాణి కార్యక్రమం చేయకుండా మూడు రోజులపాటు నిర్బంధించారు. ఇలా గత ప్రభుత్వ హయాంలో ఎన్నో పోరాటాలు చేశాం. ఇప్పుడు చిన్న చిన్న విషయాలకు సమాచార లోపంతో అనవసర అపార్థాలకు పోకండి. జనసేన పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా రాష్ట్ర బాగు కోసం ప్రజల ఉన్నతి కోసం చేస్తుంది. దీన్ని ప్రతి ఒక్కరు గౌరవించి ముందుకు సాగుదాం" అన్నారు.



# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి దిశానిర్దేశం చేసిన బండారు శ్రీనివాస్







శతఘ్ని న్యూస్: కొత్తపేట, ఈ నెల 18నుండి ప్రారంభం కాబోతున్న 4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి ఆదివారం రావులపాలెంలో శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపం నందు నియోజకవర్గంలోని నాయకులు, క్రియా వాలంటీర్లతో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ గత సంవత్సరం ఏవిధంగా నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామో అదే విధంగా ఈసారి కూడా అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మొదటి స్థానంలో కొత్తపేట నియోజకవర్గం నిలవాలని, అందుకు క్రియా వాలంటీర్లకి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని తెలియజేసారు. సభ్యత్వ నమోదులోనే కాకుండా ఇన్సూరెన్స్ క్లెమ్ చేయించుకోని పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల కుటుంబాలకు భీమా చెక్కులు అందించడంలో చాలా చురుకుగా కొత్తపేట నియోజకవర్గమే ముందు ఉందని తెలియజేసారు. ఇప్పటి వరకు మన నియోజకవర్గంలో కేవలం ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 70 లక్షలు రూపాయలు పార్టీ తరుపున మనకు అండగా నిలిచిన కార్యకర్తల కుటుంబాలకు ఇవ్వగలిగాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దొంగా వెంకట సుబ్బారావు, బొక్కా ఆదినారాయణ, మండల అధ్యక్షులు కంఠంశెట్టి చంటి, సూరపురెడ్డి సత్యనారాయణ(సత్య), తోట స్వామి, నాయకులు, వీరమహిళలు, క్రియా వాలంటీర్లు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం






## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం



శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాల మేరకు గ్రామంలో పలు సమస్యల అంశాలపై పర్యటన చెయ్యడం జరిగింది. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు దొడ్డిపట్ల, అప్పారావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు పందూరు జయకృష్ణ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉచిత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అప్పారావు మాట్లాడుతూ పిల్లలకు ఉన్నతమైన విద్య అందించే విధంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. జనరల్ సెక్రటరీ సూతి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వ అసమర్థత పాలన వల్ల పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని, కచ్చితంగా స్వచ్ఛమైన విద్య అందిస్తామని, ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రతి సమస్య పంతం నానాజీ దృష్టికి తీసుకు వెళ్లి ఆ సమస్య నెరవేరుస్తామని తెలిపారు. ప్రజలకు కావలసింది ఉచిత పథకాలు కాదని, విద్య వైద్యం అతి కీలకమైనదని వివరించారు. ఈ కార్యక్రమంకి ఆహ్వానం పలికిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు దొడ్డిపట్ల అప్పారావు, జనరల్ సెక్రటరీ సూతి శ్రీనివాస్, జనసేన వీరమహిళ గుగ్గిలపు విజయ, టీడీపీ నాయకులు కౌజు నెహ్రూ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పందూరు. జయకృష్ణ, టేకుముడి ప్రసాద్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దృష్టికి గొల్లవిల్లి గ్రామ సమస్యలు



శతఘ్ని న్యూస్: అమలాపురం, ఉప్పలగుప్తంలో నిర్వహించిన గ్రీవెన్స్ గొల్లవిల్లి సెంటర్లో గల ఎంపీపీ పాఠశాల అధ్వానంగా ఉండడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు మరియు స్మశానవాటిక మరియు డంపింగ్ యార్డ్ సమస్యలను తెలుగుదేశం మరియు జనసేన గ్రామ నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గొల్లవిల్లి గ్రామ నాయకులు వివరించిన సమస్యలు విన్న జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరలో అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ఆరిగెల నానాజీ, అడబాల సత్యనారాయణ ఉప్పలగుప్తం మండల కాపు అధ్యక్షుడు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, చీకట్ల ఏసుబాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తలా బోసు, నాగిరెడ్డి నాగబాబు, మన్చెం బాలకృష్ణ, మద్దింశెట్టి సీతారామస్వామిగా, యెరుబండి భద్ర, మరియు జనసేన తెలుగుదేశం గ్రామ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిజి రాజశేఖర్





శతఘ్ని న్యూస్: నంద్యాల, మంత్రి కందుల దుర్గేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పత్తికొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సిజి రాజశేఖర్ మొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధికైనా మేము సహాయ సహకారాలు అందిస్తామని మీ నియోజకవర్గంలో సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి వాటిని పరిష్కరించే బాధ్యత మేము తీసుకుంటామని మంత్రివర్యులు తెలియజేశారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పులి శేఖర్, నాగేశ్వరరావు, తిరుపాల్, చిరంజీవి, రామచంద్ర, సుధాకర్, వీరేష్, బసన్న ఉదయ్ తదితరులు నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## హైర్ వెహికల్ డ్రైవర్లను ఆర్టీషన్లుగా గుర్తించాలని వినతి



శతఘ్ని న్యూస్: తెలంగాణ, ఖమ్మం, అన్ని అర్హతలు ఉన్న టి.ఎస్ జెంకో హైర్ వెహికల్ డ్రైవర్లను ఆర్టీషన్లుగా గుర్తించి న్యాయం చేయాలని ఆదివారం ఖమ్మం ఎంపి రఘురాం రెడ్డికి వినతిపత్రమిచ్చారు. గురించి. టి.ఎస్ జెంకో విద్యుత్ ఉత్పాదక సంస్థలు అయిన కే.టి.పి.ఎస్ 5, 6, 7 వ దశలయందు గడిచిన15 సంవత్సరాలుగా హైర్ వెహికల్ డ్రైవర్లుగా కనీస వేతన చట్టం(జీఓ: 11) ప్రాతిపదికన కార్మిక చట్టాలకు లోబడి విధులు నిర్వహిస్తూ వేతనాలు పొందుచున్నాం. తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యుత్ సంస్థల నందు విధులు నిర్వహిస్తున్న సుమారు 23000 వేల మందిని ఆర్టిషన్ల పేరుతో సంస్థ నందు విలీనం చేసుకోవడం జరిగింది. ఆ ప్రక్రియలో టి.ఎస్ జెంకో యాజమాన్యం నిర్దేశించిన విధివిధానాలలో అన్ని అర్హతలు మాకు ఉన్నాయి. అయినప్పటికీ యాజమాన్యం వారు హైర్ వెహికల్ డ్రైవర్లు అయిన తమను విస్మరించడం జరిగింది. ఈ విషయంలో మా కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడగలరని తెలిపారు.

సంస్థ పొందుపరిచిన అర్హతలు

1. 2016 సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మరియు 2017 జనవరి మాసాలలో సంస్థ నందు కార్మిక చట్టాలకు లోబడి సంబంధిత అధికారులు అందించిన గేట్ పాసులు కలిగి ఉండాలి.
2. ఏఫ్F నిబంధనలకు అనుగుణముగా కార్మికుని పేరుపై ఉండాలి.
3. ఏ కాంట్రాక్టర్ వద్ద అయితే కార్మికులు విధులు నిర్వహిస్తున్నారో అట్టి కాంట్రాక్టర్ టి.ఎస్ జెంకో సంస్థతో ఒక సంవత్సర కాలనికి అగ్రిమెంట్ చేసుకుని ఉండాలి. ఏ.ఎం.సి(ఏన్యువల్ మెయింటెనెన్స్) అయి ఉండాలి.

పైన తెలియపరిచిన ప్రధాన అర్హతలు అన్నీ తమకు ఉన్నప్పటికీ తుది జాబితాలో హైర్ వెహికల్ డ్రైవర్లను పక్కనపెట్టి అన్యాయం చేయడం జరిగింది. హైర్ వెహికల్ డ్రైవర్లు అనర్హులు అనే విషయాలను ఏ సందర్భంలోనూ గైడ్లెన్స్ నందు పొందుపరచలేదు. అన్ని అర్హతలు ఉన్న మాకు న్యాయం జరిగేలా చూడగలరని ఎంపి రఘురాం రెడ్డికి తెలిపారు.

## కరెంటు వైర్లు పునరుద్ధరణ



శతఘ్ని న్యూస్: పాలకొండ, వీరఘట్టం మండలం, సంతనర్సిపురం గ్రామంలో గత వైసీపీ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు స్థానిక జనసేన నాయకుడు బొత్స కార్తీక్ వాళ్ళ ఇంటి పక్కన కరెంటు స్తంభానికి ఉన్న వైర్లు ఎంప్టీ స్తంభం అని తీసేయడం జరిగింది. జనసేన పార్టీలో తిరుగుతూ ప్రజలను బలపరుస్తున్నాడు అని కరెంటు వైర్లు తీసేయడం జరిగింది. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చింది కాబట్టి జనసేన నాయకుడు కార్తీక్ స్థానిక సచివాలయానికి వెళ్ళి సెక్రెటరీతో మాట్లాడటం జరిగింది. స్తంభానికి కరెంటు తీగలు పెట్టాల్సిందిగా మాట్లాడిన వెంటనే స్పందించి కరెంటు తీగలు జూలై 14 ఆదివారంనాడు వేయడం జరిగింది.

## ధనుషకి డాక్టర్ కందుల పట్టుబట్టలు అందజేత

శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం, అల్లిపురం, నేరేళ్ల కోనేరు ప్రాంతంలో పుష్పవతి అయిన అమ్మాయి ధనుషకి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పట్టుబట్టలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిర్విరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుష్పవతి అయిన అమ్మాయిలకు అలాగే నవ వధువులకు తన సహాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 34వ ప్రెసిడెంట్ నీలం రాజు, యువ నాయకులు కేదార్నాధ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024

## పల్లెలు ప్రగతి బాట పట్టేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి




★ జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: 'గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారని, అటువంటి గ్రామాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశ్వసిస్తున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని వివరించారు. రానున్న రోజుల్లో గ్రామాల రూపురేఖలే మారిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

★ వైసీపీ పాలనలో పంచాయితీలు నిర్వీర్యం..

గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయని వివరించారు. పంచాయతీలకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదన్నారు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారని గుర్తు చేశారు.. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత ఐదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు కూడా గత పాలనలో అందలేదన్నారు. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించి, అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇచ్చి, ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు కలిసి పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించటానికి డిప్యూటీ సీఎం చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

## స్టూడెంట్ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: రాజోలు, కేశవదాసుపాలెం గ్రామం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగ్ లు, యూనిఫామ్ లు, బుక్స్ లతో కలిసి కిట్ లను పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉండపల్లి సాయి కుమారి అంజి, స్కూల్ చైర్మన్ ముసునూరి రామరావు, హెచ్.ఎం రజినీ కుమారి, ఉపాధ్యాయులు రాజుబాబు, సోమశేఖర్, చుట్టుగుల్ల శివ, విద్యార్దులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, కడప పట్టణంలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సి.రామచంద్రయ్యని జనసేన పార్టీ రాజమేట పార్లమెంటు ఇంచార్జ్ శ్రీనివాసరాజు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ మరియు ఆకుల చలపతి తదితరులు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వాన్ని విజయవంతం చేయాలి: పిల్లిపొగు పీటర్ బాబు



శతఘ్ని న్యూస్: కొండెపి, జూలై 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే జనసేన పార్టీ 4వ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంను జయప్రదం చేయాలని కొండపి నియోజకవర్గ పొన్నలూరు మండల జనసేన నాయకులు పిల్లిపొగు పీటర్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ప్రమాద జీవిత భీమా, 50వేల ప్రమాద భీమా సదుపాయం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## సమస్యలను రాజకీయ కోణంలో చూడడం మంచి పద్ధతి కాదు: మేకల కృష్ణ



శతఘ్ని న్యూస్: పిఠాపురం, శంఖవరం మండల కేంద్ర గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఆర్ & బి రోడ్డుపైకు శంఖవరం గ్రామపంచాయతీ పరిధిలో గల డ్రైన్లు మురుగునీరు మరియు వర్షం కురిసిన వర్షం నీరు ఆర్ & బి రోడ్డుపై నిలబడి ఉండడటం వల్ల రోడ్డు చిత్రమైపోయి బారీ గొయ్యిలు ఆర్ & బీ రోడ్డుపై ఉండడం వలన ఆర్ & బి రోడ్డుపై నుండి కాకుండా ప్రక్క నుండి ప్రయాణం చేయవలసి వస్తుంది. వాహనాలు కూడా ప్రక్క నుండి వెళ్లే పరిస్థితి ఉందని ఎన్.డి.ఓ ప్రభుత్వం మొట్టమొదటి శంఖవరంమండల గ్రీవెన్స్ కార్యక్రమంలో ది:01-07-2024వ తేదీ సోమవారంనాడు శంఖవరం ఎంపీడీవో కార్యాలయంలో మొట్టమొదటిగా గ్రీవెన్స్ పిటిషన్ ఎంపిడిఓకి ఇవ్వడం జరిగింది (సదరు విషయం అన్ని పత్రికల నందు ప్రచురించారు). నాటి నుంచి నేటి వరకు కూడా మేము విన్నవించిన సమస్యపై అటు ఎంపీడీవో గాని, ఇటు శంఖవరం గ్రామపంచాయతీ వారు గాని ఏ విధమైన చర్యలు తీసుకోకుండా సమస్య మరింత జటిలం చేస్తున్నారు. ఈ విషయమై నేను సెల్ పోన్ లో శంఖవరం ఎంపీడీవో వారి సమస్య పరిష్కారం అడగగా ఆయన సరైన సమదానం చెప్పలేదు సరి కదా మీ ఇష్టమైన చోట అనగా కల్టెకర్టు కాదు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి రిపోర్టు చేసుకొమని శెలవు ఇచ్చారు. దీనితో చేసేది లేక తేదీ సోమవారం నాడు కాకినాడజిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గ్రీవెన్స్ పిటిషన్ ఇచ్చియున్నాను. మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు ఈ సమస్యపై కనీస స్పందన ఉండడం లేదు. ఇలా మురికినీరు ఉండడం వల్ల డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వస్తాయని భయంతో ప్రజాసమస్యను చెప్పడం జరిగింది. కానీ ప్రజాసమస్యను పరిష్కరించకుండా ఎదురుదాడికి దిగుతున్నారు. ఇటువంటి వాతావరణం అధికారులకు మంచిది కాదని, శంఖవరం పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డుపైన మురుగునీరు, వర్షపునీరు తోలగించే ఈ సమస్య నలుగురు డైలీ కూలీలతో పరిష్కారం అయ్యే సమస్య(పని)ని మండల, పంచాయతీ అధికారులు మీరు చెప్పితే మేము పరిష్కారం చేయడం ఏమిటి అనే మూర్ఖత్వపు ధోరణిలో ఉన్నారు. సమస్యలను రాజకీయ కోణంలో చూడడం అధికారులకు మంచి పద్ధతి కాదని భవిష్యత్తులో ఇలాంటి అధికారులు వలన ప్రజలు సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడతారని మేకల కృష్ణ తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, నక్కపల్లి మండలం గొడిచెర్ల ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాం కూటమి నాయకులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి వైభోయిన రమణ, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, అల్లు రమణ, నిట్లా గోవిందు, గాంధీ, బోయిన సురేష్, గర్లంక దివాణం, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024


## గురుకుల విద్యార్థులను పరామర్శించిన గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: నాయుడుపేట, ఎల్ ఏ సాగర్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహ్వారం తిని అస్వస్థకు గురైన 89 మంది విద్యార్థులలో పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఎనిమిది మంది విద్యార్థులను ఆరోగ్య పరిస్థితిని గూర్చి జనసేన నాయకుడు గునుకుల కిషోర్ పరామర్శించారు. వచ్చినప్పుడు కంటే ఇప్పుడు వారి పరిస్థితి మెరుగుగా ఉందని 3పిల్లలను జనరల్ వార్డ్ కి షిఫ్ట్ చేశామని, మిగిలిన ఐదుగురు కూడా ఇప్పుడు పర్వాలేదని, 24 గంటలు గడిచిన తర్వాత ఆరోగ్య స్థితిని వెల్లడించగలమని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లలు అనారోగ్యానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని కోరారు. మరలా ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల తీసుకోవాలి. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో గురుకుల పాఠశాలలంతా కూడా పర్యవేక్షణ లోపంతో ఇబ్బంది పడుతున్నాయి. ప్రజా ప్రభుత్వ నాయకులందరూ కూడా వాటిని పరిశీలించి ఆహారం మరియు వసతి విద్యా సౌకర్యాలను మెరుపరచేందుకు ప్రయత్నించాలని కోరారు.

## మొహరం వేడుకలో పాల్గొనాలని కిషోర్ కు ఆహ్వానం

శతఘ్ని న్యూస్: కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం మండలం, కాశీ పాలెం నందు గల పీర్లచావిడి యందు నిర్వహించు మొహర్రం వేడుకలలో జరుగు ప్రత్యేక పూజలలో మంగళవారం పాల్గొనవలసిందిగా దర్గా యువకులు కొందరు జిల్లా జన సేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ని కలిసి సాదరంగా ఆహ్వానించారు. ఇందుకు స్పందించిన కిషోర్ కుమార్ తాను తప్పకుండా కాశీ పాలెం పీర్ల చావిడి వద్ద జరిగే మొహర్రం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటానని యువకులకు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ ను ఆహ్వానించడానికి వచ్చిన యువకులు కిషోర్ కుమార్ ను ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు.




## అనిగేరు గ్రామంలో పర్యటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల పంచాయతీ పరిధిలో అనిగేరు గ్రామంలో ప్రజల్లోనే సమస్యలు అడిగి తెలుసుకున్న తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు. వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని, ఆస్పత్రికి వెళ్లాలన్న, సంతకి రావాలన్న మాకు ప్రధాన రహదారి వర్షంపడితే నరకయాతన అని, మాకు స్కూలు బిల్లింగ్ లేక కమిటీ హాల్ లో స్కూలు నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మించాలని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి మా యొక్క సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యోడ్ల శీను, ముర్ల బాలురెడ్డి, ముర్ల తమ్మిరెడ్డి, గోపి, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబీ, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలి: కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్






శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి గ్రామ స్థాయిలో వ్యక్తిగతంగా సామాజికంగా ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లాలోని ఉప్పలగుప్తం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేసు వర్ధన్ రెడ్డిలు అర్జీ దారుల నుండి సుమారు 69 అర్జీలను స్వీకరించారు. వీటిలో భూ సమస్యలు 9, సామాజిక భద్రత పింఛన్ల సమస్యలు 6, ఆరోగ్య పరమైన సమస్యలపై ఆరు, సురక్షిత త్రాగునీటి సరఫరా సమస్యలపై ఆరు, రెవెన్యూ సమస్యలపై 13 అర్జీలు అందగా మిగిలినవి ఇతర సమస్యలుగా ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి నిబంధనలకు లోబడి పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. అందిన అర్జీలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి సకాలంలో నాణ్యమైన పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో అందించాలన్నారు. దీర్ఘకాలికంగా గ్రామాలలో ఉన్న సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కార మార్గాలు త్వరితగతిన చూపాలన్నారు. ప్రజా వినతుల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.ప్రసాద్ మండల తాసిల్దార్ కే మల్లికార్జునరావు డ్రైనేజీ విభాగం డివిజనల్ ఇంజనీర్ ఎం వివి కిషోర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎం రాంబాబు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రాజకుమార్, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్ వి భరతలక్ష్మి డివిజన్ స్థాయి మండల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వారాహి షోడశ రాత్రి పూజా మహోత్సవాలు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం ఆదిశేష నిలయము నందు జరుగుతున్న వారాహి షోడశరాత్రి పూజా మహోత్సవాలలో భాగంగా అఖండ పూజా, హోమ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. పదకొండవరోజు వివిధ రకముల పళ్ళు, కూరగాయలతో విశేష హోమద్రవ్యాలతో ధూమ్రవారాహి, బృహద్వారాహి మూల మంత్రాహుతులు హోమకుండంలో సమర్పించారు. ఈ కార్యక్రమానికి మాగం గ్రామానికి చెందిన దివంగత కొమ్మిరెడ్డి సుబ్బారావు కుటుంబ సభ్యులు 10 వేలు, పప్పులవారి పాలెంకు చెందిన పప్పుల ప్రవల్లిక 7 వేలు, బెంగుళూరుకు చెందిన మోరం వెంకట్రావు, మోరం వెంకట రామప్రసాద్ 6 వేలు, అమలాపురం పట్టణానికి చెందిన కొమానపల్లి సరళ 6 వేలు, మాకిరెడ్డి వెంకట నాగసత్య పూర్ణిమ 5 వేలు, అన్నంనీడి జానకిరామయ్య 5 వేల రూపాయలు విరాళం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ గుర్రం వెంకట శివ నాగరాజ(రాజ), డాక్టర్ లింగోలు చందు (న్యూరోసర్జన్), నల్లా శ్రీధర్, తోట లక్ష్మణరావు, సుదా ప్రసాద్, బద్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం ఎంపీ హరీష్ ను కలిసిన చేనేత కార్మికులు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ ను చేనేత కార్మికులు కలిసి చేనేత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు అమలాపురం రూరల్ ఇమ్మిడి వరప్రాదు, కూటమి నేతలు సోరపల్లి పద్మినీ, కుమార్ మాజీసర్పంచులు, సోరపల్లి రామలింగేశ్వరరావు, మందగెద్దయ్య తదితరులున్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024







## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరపాలి: తీగల చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు, ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలని నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడంతో పాటుగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై జనసేన పార్టీ నాయకులు పలు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు కేంద్రంగా గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా చెన్నెకు రేషన్ బియ్యం యాధేచ్ఛగా తరలిందని అందుకు పలు శాఖల అధికారులు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో సూత్రదారులైన స్మగ్లర్లు, అధికారుల గుట్టు రట్టు కావాలంటే సమగ్ర విచారరణ జరగాలని అందుకు సంభందించి ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు నాగార్జున, సాయి కిరణ్, వేణు, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కూటమి నేతలు



శతఘ్ని న్యూస్: రాజంపేట, టి.సుండుపల్లి మండలంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కాలుష్యం నివారణ కోసం సుండుపల్లి ఎస్సై అషన్ బాషా మరియు ఎన్డీయే కూటమి నేతలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లనాయుడు, పాఠశాల ప్రతినిధులు, విద్యార్థులు, రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్, ఎన్డీయే కూటమి నాయకులు యర్రం రెడ్డి, దామోదర నాయుడు, రెడ్డయ్య, బాలాజీ నాయక్, బీసీ నేతలు వెంకటరమణ, చెన్నకృష్ణ, సురేష్, పలువురు జనసేన, తెలుగుదేశం శ్రేణులు జనసైనికులు పాల్గొన్నారు.

## కంచిపల్లి అబ్బులును పరామర్శించిన ఎంపి గంటి హరీష్



శతఘ్ని న్యూస్: అమలాపురం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంచిపల్లి అబ్బులు తల్లి ఇటీవల స్వర్గస్తులవడం జరిగింది. వారి కుటుంబాన్ని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి సోమవారం పరామర్శించడం జరిగింది. అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జనసేన నాయకులు కంచి పల్లి అబ్బులు తల్లి కంచిపల్లి సత్యవతి చిట్టెమ్మ ఆకస్మిక మృతికి సంతాపం తెలియజేసిన పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, లింగోలు పండు, వాకపల్లి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్, జగదీష్, చిక్కాల గణేష్, ఆశెట్టి ఆదిబాబు తదితరులు పరామర్శించడం జరిగింది.

## జనసేన పార్టీ ఎమ్ ఎల్ సి హరి ప్రసాద్ ను కలిసిన జర్నలిస్ట్ సంఘ నేతలు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, జనసేన పార్టీ శాసన మండలి సభ్యులు పసుపులేటి హరి ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ సంఘ నేతలు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఏపిడబ్లుజె మాజీ అధ్యక్షులు సోమసుందరం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ సభ్యులు ఎమ్.ఎన్.వి ప్రసాద్ (బాబీ) తదితరులు పాల్గొన్నారు.

## నడక ఉద్యమనేత జె ఎల్ తోష్ట్రీవాల్ 94వ జయంతి



శతఘ్ని న్యూస్: అమలాపురం, వాకర్స్ యోగా లాఫింగ్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు, వాకర్స్ వాయిస్ (మినీ సమాచార మాసపత్రిక) ఎడిటర్ జి ఎన్ రావు ఆధ్వర్యంలో నడక ఉద్యమనేత జేఎల్ తోష్ట్రీ వాల్94వ జయంతి నిర్వహించారు. అంతర్జాతీయ వాకర్స్ మాజీ అధ్యక్షులు నడక ఉద్యమ రథసారథి, నడక సూర్యుడు జేఎల్ తోష్ట్రీవాల్ 94వ జయంతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం, బోడసకుర్రు–దేవర్లంక టిడ్కో గృహం సి 16–జి ఎఫ్ 3లో జరిగింది. సంస్థ అధ్యక్షులు జి ఎన్ రావు మాట్లాడుతూ నడక ఉద్యమంలో రథసారధిగా ఎన్నో నూతన క్లబ్బులు ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుడు తోష్ట్రీవాల్ అన్నారు. అంతర్జాతీయ అధ్యక్షుడిగా నడక ఉద్యమాన్ని అంకితభావంతో గ్రామ గ్రామానికి తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నిధులు జి.రవి కుమార్, జి. భాగ్యలక్మి పాల్గొన్నారు.

## కార్యకర్తల్ని కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కళ్యాణ్: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న నేపధ్యంలో ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టం, ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు. గత సంవత్సరంలో సుమారు ఆరు లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని, మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు.

## స్పందనలో కృష్ణాపురం ప్రజల వినతి

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, కృష్ణాపురం పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో సోమవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన ద్వారా కృష్ణాపురం ప్రజలు ఐకమత్యంతో భూపోరాటం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడుపూరు శ్రీను గోర్లె అప్పలనాయుడు, పోట్నూరు లక్ష్మనాయుడు గంట్యాడ బంగారి కెల్లా రమణ పిన్నింటి సత్యం లింగాల ఆదినారాయణ కుప్పిలి శివ నడుపూరు సత్యం గోర్లె రాధ నడుపూరు రామలక్ష్మి పిన్నింటి సత్యం నడుపూరు శ్రీరాములు మహాంతి సత్యం పిన్నింటి ఆదినారాయణ, మొల్లు రమణ తదితరులు, కృష్ణాపురం ప్రజలు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024





## 16 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నూతన ఉచిత విధానం ద్వారా విక్రయం




శతఘ్ని న్యూస్: అమలాపురం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఆరు ఇసుక స్టాక్ పాయింట్లలో ఈనెల 9వ తేదీ నుండి ఇప్పటి వరకు 16 వేల మెట్రిక్ టన్నులు నూతన ఉచిత విధానం ద్వారా విక్రయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో సమావేశపు మందిరం నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఉచిత ఇసుక విధానం ద్వారా ఇప్పటి వరకు 16 వేల మెట్రిక్ టన్నులు విక్ర యించగా ఇంకా ఆరు స్టాక్ పాయింట్లలో 2,27,000 మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వ లు ఉన్నాయని ఆయన తెలిపారు. గోదావరి నదిలో అనువైన ఇసుక రీచ్ లను గుర్తించాలని కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. తీర ప్రాంత మండలి పరిధిలో ఉన్న రీచ్ లను మ్యాపింగ్ చేసి నివేదిక రూపొందించాలని ఆదేశించారు తీర ప్రాంత మండలి పరిధిలో ఉన్న రీచులలో సెలినిటీ ఉన్న వాటిలో ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వరాదని సూచించారు. ఇసుక రీచ్ ల ద్వారా స్టాక్ పాయింట్లకు చేరుతున్న ఇసుక పరిమాణం విక్రయాలపై అధికారులతో ఆరా తీశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు మూలంగా స్టాక్ పాయింట్లు వద్ద వాహనాలు దిగబడి అదనపు ఖర్చులు పెరుగుతున్నాయని ఆర్డీవోలు జిల్లా కలెక్టర్ కి వివరించగా, అదనపు ఖర్చు వివరాలను కమిటీ సభ్యులు కూర్చుని చర్చించి మెట్రిక్ టన్నుకు ఎంత అవుతుందో విభజించి వినియోగదారుల నుండి అదనపు ఖర్చు వసూలు చేయాలని కమిటీ తీర్మానించిందన్నారు. అమ్మకాలు డిజిటలైజేషన్ సీసీ కెమెరాల నిఘా తదితర ప్రక్రియలపై పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా స్టాక్ పాయింట్లు నుండి ఒక కిలోమీటర్ నుండి ఐదు కిలోమీటర్లు ప్రాతి పదికన రవాణా చార్జీల సీలింగ్లను నిర్దేశించాలని జిల్లా రవాణా అధికా రులను ఆదేశించారు. ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై 20 మెట్రిక్ టన్నుల ఇసుకను రోజువారీగా సరఫరా చేయవచ్చున న్నారు ఇసుక సరఫరా లో ఉత్పన్నమ య్యే . ఫిర్యాదులకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800-425 6021 కు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఈమెయిల్ డిఎంజిఓఏఎంపిసేండ్ కంప్లెంట్స్ @ యాహు డాట్ కామ్ లో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇసుక తరలింపులో సెక్యూరిటీ పరంగా వాటర్ స్ప్రేయింగ్ తార్పాలైన్లు ఏర్పాటు వంటి అంశాలను సంబంధిత అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. కమిటీ జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశమై ఇసుక ఉచిత విక్రయానికి సంబంధించి ఏజెన్సీల ఎంపిక పారామీటర్స్, పెనాల్టీలు విధింపు ఇసుక పరిమాణం కొలతలు అంశాలపై చర్చించడం జరుగు తుందన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ 24/7 పోలీసులు రెవెన్యూ ఉద్యోగులు స్టాక్ యార్డ్ లో వద్ద నిఘా ఉంచాలని ఆదేశించారు. మత్స్యశాఖ బోట్లు రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ అంశాలలో చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక తరలింపులో లారీ యూనియన్ అసోసియేషమ్లు వారి ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ఇసుక పరిమాణం కొలతలకు సంబంధించి ఒక సిస్టమెటిక్ విధానాన్ని రూపొందించాలని ఆదేశించారు. పోలీస్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఇసుక తరలింపు విక్రయాలు తదితర ప్రక్రియలో ప్రక్క దారి పట్టకుండా మానిటరింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, అడ్మిన్ ఎస్పీ ఎస్ ఖాదర్ బాషా, రామచంద్రపురం కొత్తపేట ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ జీవివి సత్యనారాయణ, జిల్లా ఖనిజాభివృద్ధి అధికారి సాయిరాం సింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ వి సుజాత, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహక ఇంజనీర్ సందీప్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ కాశీ విశ్వేశ్వరరావు డిపిఓ దాసరి రాంబాబు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాపుల హక్కుల పరిరక్షణ కోసం పుట్టిన సంఘమే కే.హెచ్.పి.ఎస్

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభాలో నాలుగింట ఒకటో వంతు జనాభా కలిగిన కాపు, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులకు 90 శాతానికి పైగా ఓట్లు వేయడంతో కూటమి అధికారంలోకి రావడానికి మార్గం సుగమమైనది. వైకాపా ఓడిపోవడానికి గల కారణాలను పరిశీలిస్తే కర్ణుడి చావుకు ఎన్ని రకాల కారణాలు ఉన్నాయో తాజా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓడిపోవడానికి అన్ని రకాల కారణాలు ఉన్నాయి. అదే సమయంలో ఉమ్మడి కూటమి అభ్యర్థులు విజయం సాధించడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా కొన్ని విషయాలు చెప్పుకోవచ్చును. అందులో మొదటిది ప్రతిపక్ష ఓట్లను చీలనివ్వకుండా పవన్ కళ్యాణ్ ఒక మెట్టు తగ్గి తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకొని, కూటమి విజయంకోసం కృషి చేయాలని సభ్య సమాజానికి ముఖ్యంగా కాపు వర్గీయులకు పిలుపు ఇవ్వడం. రెండవదిగా 74 సంవత్సరాల సమయంలో పాత కేసులు అంటూ చంద్ర బాబు నాయుడు ను జైలులో పెట్టించి ఈతి బాధలకు గురిచేయడం, మూడోది తన అక్కను ఎందుకు వేధిస్తున్నారంటూ ఆకతాయిలను నిలదీసి ప్రశ్నించినందుకు రేపల్లె సమీపంలో అమర్నాథ్ గౌడ్ అనే ముక్కు పచ్చలారని బాలుణ్ణి సజీవ దహనం చేయడం, నాలుగోది ఆంధ్రుల అభిమాన నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు మీద ఉన్న అభిమానంతో పల్నాడు ప్రాంతంలో తోట చంద్రయ్య అనే కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కోడిపిల్లని కోసినట్లుగా గొంతు కోసి చంపడం వంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. ఆ సంఘటనల పర్యవసానమే వైకాపా కు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పారు. అయితే ఒక్కసారి ఓడిపోయిన వాడు మరో మారు ఏవిధంగానైనా మనసు చేతనో, మాయ చేతనో, డబ్బుచేతనో, దౌర్జన్యం చేతనో మళ్లీ అధికారంలోకి రావాలని ఓటమిని మూట కట్టుకున్న తొలిరోజు నుంచే తన ప్రణాళికలను అమలు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, ఇతర కాపు అనుబంధ సామాజికవర్గాలకు చెందిన ప్రజలు ఐకమత్యంగా కలిసిమెలసి ముందుకు సాగాలని కాపు సంఘాలు సంకల్పించడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయాలతో సంబంధం లేకుండా కాపు సమాజం శ్రేయస్సు కోసం పుట్టిన సంఘమే కాపు హక్కుల పరిరక్షణ సమితి. ఈ సంఘానికి గుంటూరు నగరానికి చెందిన ఫణి కుమార్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నారు. ఈయన కాపు సమాజం శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. కుటుంబ నేపథ్యం సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు కావడంతో సాధారణ ప్రజలు, రైతు సోదరుల ఇబ్బందులు అన్నీ తెలిసిన వ్యక్తిగా బాగా రాణిస్తున్నారు.రాజకీయ ప్రస్థానం అనేది ఆశించిన స్థాయిలో లేనప్పటికీ రాజకీయంగా జనసేన లో సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ఫణి కుమార్ గతంలో కాపు కమ్యూనిటీకి ఉచిత మాట్రిమోనీ గ్రూప్ లు క్రియేట్ చేసి కాపు బిడ్డలకి ఉచితంగా పెళ్లిళ్లు జరిగేలా ప్రణాళిక చేసి అమలు పరిచారు. అక్కడ అతనికి మంచి గుర్తింపు వచ్చింది. అయితే అంచలంచెలుగా ఎదిగిన ఫణి కుమార్ కు పలువురు రాష్ట్ర స్థాయి రాజకీయ నాయకులతో సైతం పరిచయాలు భేషుగ్గా ఉన్నాయి. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో ఆశాజనకమైన సంభంధాలు కలిగి ఉండటం ఫణి కుమార్ కు కొంత మేలును చేకూర్చనుంది. గత ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి తన చారిటీ సంస్థ తరుపున సోషల్ మీడియాలో గణనీయమైన ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి ఫణి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, కాపులలోని ఇతర బి.సి.వర్గాలకు చెందిన వారిని ఏకం చేయడంతో బాటు జనహృదయ నేత, కాపు లెజెండ్ పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని తమ అంతిమ లక్ష్యం అన్నారు. తమ లక్ష్య సాధన కోసం అన్నివర్గాలను కలుపుకొని కాపులందరిని ఒక తాటిమీదకి తెచ్చి, తమ లక్ష్య సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం 2029 లో పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసే లక్ష్యం దిశగా అడుగులు ముందుకు వేస్తామని కొండపల్లి ఫణి కుమార్ వివరించారు.






## జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలని గంధం ఆనంద్ పిలుపు




శతఘ్ని న్యూస్: మదిర, ఈ క్రియాశీలక సభ్యత్వం గురించి మధిర నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ జనసైనికులు, పార్టీ సానుభూతిపరులు, అభిమానులకు మనవి. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతి జనసైనికుడి కుటుంబానికి భరోసా కల్పించాలనే దృఢ సంకల్పంతో జనసేనపార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకురావడం జరిగింది. గత మూడు దశలుగా ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది జనసైనికుల కుటుంబాలు లబ్ధిపొందిన విషయం అందరికి తెలిసిందే కావున ఈనెల 18 నుండి 28 వరకు జరిగే నాలుగవ దశ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. రూ.500 లతో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాదం జరిగి గాయపడిన వారికి రూ.50000 వరకు ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబానికి ఐదు లక్షలు ప్రమాదభీమా వస్తుంది. క్రియాశీలక సభ్యత్వం మధిర నియోజకవర్గంలోని ఉన్న జనసైనికులు, పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు ప్రతి ఒక్కరు, ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలి అని కోరుకుంటున్నానని తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024






## మంత్రి నారా లోకేష్ ని మర్యాదగా కలిసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజవర్గంలో బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్ మరియు మత్స్యకారుల రెసిడెన్షియల్ స్కూల్ పరిస్థితిని తెలుసుకుని తక్షణం దానిమీద తగుచర్యలు తీసుకోవాలని, దానికి కావలసిన స్థలం కేటాయించాలని హెచ్ఆర్డి మినిస్టర్ నారా లోకేష్ ని మంగళగిరిలో కలిసి వినతిపత్రం సమర్పించిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. అలాగే నరసాపురం నియోజవర్గంలో ఉన్న సమస్యలను క్లుప్తంగా వివరించి పరిష్కారం అయ్యేలాగా తగు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి నారాలోకేష్ ని బొమ్మిడి నాయకర్ కోరడం జరిగింది.

## మంత్రి సంజీవరెడ్డి సవితని మర్యాదపూర్వకంగా కలిసిన బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: మంగళగిరిలో బీసీ సంక్షేమం మరియు ఈడబ్ల్యూఎస్ మంత్రి సంజీవరెడ్డి సవితని కలిసిన నరసాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో ప్రస్తుతమున్న బీసీ హాస్టళ్లు మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితిని వాటి ప్రస్తుత సమర్ధ్యం మరియు రాబోయ రోజుల వాటి పురోగతి గురించి నియోజకవర్గంలో ఆర్ధికంగా వెనుకబడిన వాళ్ళకి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని, వాటికోసం ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రిని కోరారు.

## కౌన్సిలర్ గా ఓడిపోయినా ప్రజలకు అండగా ఉంటా : రాగాల నాని

శతఘ్ని న్యూస్: మైలవరం, కొండపల్లి మునిసిపాలిటీ ఎస్ టి కాలనీ ఐదవ డివిజన్ డ్రైనేజీ కాలువ మీద సిమెంట్ కాంక్రీట్ బిల్ల విరిగిపోయి మూడు సంవత్సరాలుగా అక్కడ ఉన్న ప్రజలు ఇబ్బంది పడి  ప్రమాదానికి గురవుతున్నారు. పరిస్థితి గత వైసిపి ప్రభుత్వంలో ఎవరు పట్టించుకోకపోవడంతో ఆ సమస్య ఇప్పుడు జనసేన పార్టీ నాయకులు  రాగాల నాని దృష్టికి రావడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వెంటనే స్పందించి బొలియాశెట్టి శ్రీకాంత్, జనసేన నాయకులు రాగాల నానిలు సొంత నిధులతో విరిగిపోయిన సిమెంట్ కాంక్రీట్ బిళ్ళను తీయించి మరలా కొత్త సిమెంట్ కాంక్రీట్ బిళ్ళను కాలువ మీద తయారు చేయించడం జరిగింది. మరియు దగ్గరుండి కార్మికులతో టీడీపీ సీనియర్ నాయకులు కంప ఆంజనేయులు సమక్షంలో వేయించడం జరిగింది. ఇప్పుడు వచ్చే పోయే వాహనాలకు ఇబ్బంది లేకుండా చేసినందుకు ఎస్టీ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. జనసేనపార్టీ నాయకులు రాగాల నాని అక్కడున్న వంటి ప్రజలతో మీకు ఏ ఒక్క సమస్య వచ్చిన మీకు తోడుగా ఉండి మీ యొక్క సమస్యను పరిష్కరించే విధంగా ముందుకి వస్తాను అని చెప్పడం జరిగింది. తొందర్లోనే ఈ ఐదవ వార్డ్ అభివృద్ధి కొండపల్లి మున్సిపాలిటీలో మొదటి స్థానం ఉండేలా కృషి చేస్తామని చెప్పారు.



## పేరుపాలెం బీచ్ లో గల్లంతైన యువకుని కోసం గాలింపు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన పాటి పురుషోత్తం (హానుమ) (19) పేరుపాలెం బీచ్ లో గల్లంతయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకస్మతుగా పేరుపాలెం ఘటనస్థలానికి వెళ్ళి అధికారులకు గాలింపు చర్యలు వేగవంతంగా చెయ్యాలని ఆదేశించారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బెస్తవారిపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



శతఘ్ని న్యూస్: గిద్దలూరు, బెస్తవారిపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముందుగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అందులో పనిచేసే కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి లంకా నరసింహరావు, మండల అధ్యక్షులు మధు, ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తిరుపాలు, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు, చెన్నయ్య తదితరులు శాలువాతో సన్మానించడం జరిగింది.

## పాడైపోయిన సరకు విక్రయిస్తున్న స్పెన్సర్స్



శతఘ్ని న్యూస్: విశాఖలోని స్వర్ణభారతి స్టేడియం సమీపంలో ఉన్న స్పెన్సర్స్ స్టోర్‌లో ఆహార పదార్థాలు కుళ్లిపోతున్నా, పాడైపోయిన సరకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల ఆ స్టోర్‌లో పెట్టిన రొట్టె నాణ్యత దారుణంగా ఉంది. ఇక్కడ విక్రయానికి పెట్టిన బ్రెడ్ స్పెన్సర్స్‌లో తయారైనట్టే నిర్వాహకులు చెబుతున్నారు. ఈ నెల 12న వినియోగదారులు ఆ రొట్టెల్ని కొనుగోలు చేసే సమయంలో వినియోగదారుల హక్కుల సంఘం ప్రతినిధులు, శివ వడ్లమూడి ఆధ్వర్యంలో నడుస్తున్న అప్ సబ్ కీ అవాజ్ సంస్థ ప్రతినిధులు అక్కడకు వచ్చి రొట్టెను పరిశీలించారు. ఆ బ్రెడ్డుపై ముందురోజు తయారైనట్టు తేదీ ఉండగా, ఈనెల 15న గడువు తేదీని ప్రకటిస్తూ రొట్టెపై వివరాలున్నాయి. అయితే ఆ బ్రెడ్డు మాత్రం చూసేందుకు దారుణంగా, పాచిపోయినట్టుగా పాడై ఉంది. దీంతో ఈ సంఘం ప్రతినిధులు వీడియోలు తీసేందుకు ప్రయత్నించగా స్టోర్ నిర్వాహకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బ్రెడ్డు బానే ఉందని, గడువు కూడా ఉందని చెప్పేందుకు ప్రయత్నం చేశారు. దీంతో వినియోగదారులంతా ఆశ్చర్యపోయారు. పాడైపోయిన బ్రెడ్డును అమ్మకానికి పెట్టారని ఆందోళనకు దిగారు. వాస్తవానికి ఆ దుకాణంపై గతంలోనూ వినియోగదారుల ఫోరంలో కేసు (75/2024) – కోర్టు హాల్ వన్ వుడా కాంప్లెక్స్ బిల్డింగ్, సిరిపురం  నమోదై ఉంది. అయినా నిర్వాహకుల తీరులో మార్పు రాలేదని ఖాతాదారులు వాపోయారు కనీసం ఫుడ్ సేఫ్టీ అధికారులు గానీ జివిఎంసి అధికారులు గానీ ఎవరు కూడా వీటి పైన స్పందించబడు ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ధోరణి చూస్తే ప్రజలకు అనారోగ్యం కల్పించే దశగా అధికారులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది దీనిపైన ఉన్నత అధికారులు తక్షణమే స్పందన తెలియజేస్తారేమో ఆశావాహులుగా ఎదురు చూస్తున్నాం. అధికారులు దృష్టి సారించి స్పెన్సర్స్‌లో జరుగుతున్న అన్యాయాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




మంగళవారం, 16 జూలై 2024

## తాడేపల్లిగూడెం రోడ్లకు మహర్దశ

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం స్థానిక ఒకటో వార్డు ముస్లిం కాలనీ నందు 33 లక్షల రూపాయలతో డ్రైనేజీ మరియు సిమెంట్ రోడ్లు పనులు. తాడేపల్లిగూడెం మున్సిపల్ ఒకటో వార్డు నందు 33 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన టౌన్ ప్రెసిడెంట్ వర్తనపల్లి కాశి, ఒకటవ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చాపల రమేష్ పనులను పర్యవేక్షించారు. వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ పనులు మొదలు పెట్టారని అందులో భాగంగా స్థానిక ఒకటవ వార్డు ముస్లిం కాలనీ నందు సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ అవుట్ పనులు మొదలెట్టారని, కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజులలో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మొదలెట్టడం ఒక బొలిశెట్టికే సాధ్యమని, నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులని అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితి అందరికీ తెలిసిన విషయమేనని ఎలక్షన్ సమయంలో పల్లెపోరు, ప్రచార కార్యక్రమాల్లో కూటమి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు తెలుసుకుని రోడ్లు డ్రైనేజీ పరిస్థితులు చూసి చలించిపోయారని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాలనను ఎండగట్టిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియోజకవర్గంలో అనేక పనులతో పాటు ఒకటవ వార్డులో సీసీ రోడ్డు వేస్తున్నందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవభట్ల విజయ్, బయనపాలేపు ముఖేష్, గొంపా లోవరాజు, సంధక రమణ, అల్లు సత్య, పండు, మరియు మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం, పురుషోత్తపట్నం నుండి రఘుదేవపురం వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు పడి అస్తవ్యస్తంగా మారడం వలన అటుగా ప్రయాణించే ప్రయాణికులు గుంతలలో పడి గాయాలుపాలవుతున్నారు. ఈ గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులు చేయుటకు గాను రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పోలవరం ప్రాజెక్ట్ పనులను చేస్తున్న మెగా వారిని అడగగా వారు స్పందించి పురుషోత్తపట్నం నుండి రఘుదేవపురం వెళ్లే ప్రధాన రహదారిలో గల గుంతలను పూడ్చి చిప్స్ వేయిస్తామన్నారు. సోమవారం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందుబాటులో లేని కారణంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి స్వయంగా వెళ్లి జరుగుతున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లే నేడు ఈ దుస్థితి పట్టిందని, ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించేందుకు వీలుగా మెగా వారి సహకారంతో నేడు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టామని, ఈ పనులు పూర్తి అవడానికి కనీసం 4 రోజులు సమయం పడుతుందని తెలియజేసారు. రానున్న రోజుల్లో ఈ రహదారిని మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.  ఈ కార్యక్రమంలో ఎండిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 16 జూలై 2024

